


## ఎన్జీవో సంఘాల టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్ర ధర్‌బాబు క్యాంపు కార్యాలయంలో ఏపీ ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సరం టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, కార్యదర్శి నాయుడు వెంకటస్వామి తదితర సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**ఇందుకూరుపేట డిసెంబర్ 26 ప్రభాతవార** ఇందుకూ రుపేట మండలం రాముడు పాళెం గ్రామంలో జిల్లా పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డితో కలిసి కోవూరు ఎ మ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా లబ్దిదారుల నుండి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సంద ర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ఎంతో దూరదృష్టితో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నవరత్నాల ద్వారా సంక్షేమపదకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చేస్తు ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నా రని అన్నారు. దేశ చరిత్రలో ఆదర్శ ముఖ్య మంత్రిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. రా ముడు పాలెంలో తాము అందించిన సంక్షేమ పధకాలు వివరాలు వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకు లుమండలపార్టీ కన్వీనర్ మావూలూరు శ్రీనివా సులురెడ్డి, రాపూరు సర్పంచ్ ఉడతా వెంకట శేషయ్య, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కు మార్, తహసిల్దారు సుబ్బయ్య, ఎపిడిఓ కల్పన, హౌసింగ్ ఏఇ వెంకటేశ్వర్లురెడ్డి, ఇరిగేషన్ ఏఇ భాస్కర్‌రెడ్డి, ఎం ఇఒ శ్రీహరిబాబు, ఆయాశా ఖాల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** అర్హులైన ఏఒక్కరు పింఛను రాకుండా మిగిలిపోరాదని వారి అభ్యర్ధనలను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే జనవరి 5వ తేదీ లోగా నివేదికలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అధికారులు ఆదేశించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, డీఆర్‌వో వెంకట నారాయణమ్మలతో కలిసి వైఎస్ఆర్ పింఛను కానుక, నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు, మాండూస్ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటల అంచనాలు తయారీ, విత్తనాల పంపిణీ, వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్య కేంద్రాలు, స్పందన అర్జీల పరిష్కారం కోర్టు కేసుల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి నెలా మూడు లక్షల మందికి పైగా లబ్దిదారులకు రూ.80 కోట్లు పింఛను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దాదాపు 12వేల మంది పింఛనుదారులను అనర్హులుగా గుర్తించడం జరిగిందని, వారందరికీ తప్పనిసరిగా నోటీసులు వెంటనే జారీ చేయాలన్నారు. వారి నుంచి అభ్యర్థలను సరైన ఆధారాలతో స్వీకరించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వాటిని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే జనవరి 5వ తేదీ లోగా సంబంధిత నివేదికలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వారి అభ్యర్థనలను సచివాలయ సిబ్బందితో సహా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశీలించాలని సూచించారు. ఈ విషయమై ప్రతి రోజూ మండల ప్రత్యేక అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పర్యవేక్షించి రోజువారి నివేదికలు అందజేయాలన్నారు. అర్హులైన ఏ ఒక్క పింఛనుదారు కూడా పింఛను రాకుండా తప్పిపోరాదని, అనర్హులు ఏ ఒక్కరు కూడా పింఛను పొందరాదని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ జగనన్న కాలనీల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, నిర్ణీత లక్ష్యం మేరకు మరింత పురోగతి సాధించాలన్నారు. పీఎంఏవై గ్రామీణ్ అన్ని యూనిట్లు ప్రారంభం కావాలన్నారు. ఇకపై బిఎల్ స్థాయికి చేరుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న లబ్దిదారులందరికీ రూ.35 వేల ఆర్థిక సహాయం అందించి త్వరగా గృహ నిర్మాణం పూర్తయ్యేలా పర్యవేక్షించాలన్నారు. మాండూస్ తుఫాను వలన దెబ్బతిన్న పంటల అంచనాలను పక్కాగా తయారు చేయాలని, అన్ని సచివాలయాల్లో ప్రదర్శనకు ఉంచాలని సామాజిక తనిఖీ సజావుగా జరిగేలా చూడాలన్నారు. నిజంగా దెబ్బతిన్న పంటల నివేదికను రూపొందించాలని ఫిర్యాదులకు తావు లేకుండా అర్హులైన ఏ ఒక్క రైతు లబ్ది పొందకుండా తప్పిపోరాదని సూచించారు. అర్హులైన రైతులందరూ 80 శాతం సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పంటల వారీగా ఇన్‌పుట్ సబ్సిడీ పొందే రైతుల జాబితా సజావుగా సిద్ధం చేయాలన్నారు. వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం కోసం రూ. 2.5 కోట్లను పంచాయతీరాజ్‌శాఖకు విడుదల చేయడం జరిగిందని, వెంటనే అన్ని చోట్ల నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు వ్యక్తిగతంగా సందర్శించి వాటి నివేదికలను అందజేయాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలోనే అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. కోర్టు కేసులు ధిక్కరణకు గురి కాకుండా చూడాలని, కలెక్టరేట్‌లోని న్యాయ విభాగంతో సమన్వయం చేసుకుని కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి విజ్ఞాపన పత్రాలను స్వీకరించారు. సంబంధిత అధికారులను పిలిపించి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# తహసిల్దారు కార్యాలయం వద్ద ఆందోళన



సీతారామపురం డిసెంబర్ 26 ప్రబాతవార్త సీతారామపురం రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 1 లో వున్న 431 ఎకరాల మేత పోరంబోకు ఉంది. మొత్తం మేత పోరంబోకు భూమిగా రెవిన్యూ రికార్డులలో సైతం ఉంది. అందులో దాదాపు 87 ఏకరాల భూమిస్వాహాకు గురైందని గ్రామస్తులు తహసిల్దారు కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. కోర్టు ఆదేశాలంటు ఈ నెల 24 వ తేదిన కొందరు కొనుగోలు దారులు రెవిన్యూ సిబ్బందితో భూమి వద్దకు రావడంతో గ్రామంలోఅలజడి రేగింది. స్వాహకు గురైన భూమిలో 47 ఏకరాల భూమి మా పేరు మీదు రిజిష్టర్ అయిందని మరో 40 ఏకరాల భూమి రిజిష్టేషన్ ప్రక్రియ పనులలో ఉందని మాపై రిజిష్టేషన్ అయిన భూమిని చూపించాలని కొందరు రెవిన్యూ అధికారులను, సర్వేయర్‌లను తీసుకొని వెళ్లి కొలతలు వేయించడంతో గ్రామంలో చర్చలు జరిగాయి. గ్రామస్తులు రెవిన్యూ అధికారులను వివరాలు అడుగగా తనకేమి తెలియదని చెప్పడంతో గ్రామస్తులలో ఆందోళన మొదలైంది. ఈనేపద్యంలో గ్రామస్తులుసర్పంచ్ భాగ్యమ్మ ఆద్వర్యంలో తహసిల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి తహసిల్దారు సాజియాబేగంకి వినతి పత్రం అందజేశారు. ఈ కుంభకోణంలో ఆరుకోట్లు చేతులు మారాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చంద్రబాబు ఫ్లెక్సీలు అడ్డుకుంటే ఏరులై పారుతుంది !



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావలి పర్యటన సందర్బంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్స్‌ల్ని అడ్డుకుంటే ఏరులై పారుతుందని, ఎవరు ఆపుతారో చూసుకుంటామని, తమ సత్తా ఏమిటో చూపిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి సీనియర్ నేత, కాపు ప్రముఖ నేత మలిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. సోమవారం కావలి పట్టణంలో నారా ఫ్లెక్స్‌లు కడుతుంటే మున్సిపల్ కమిషనర్ కట్టవద్దని హెచ్చరికలు చేశారన్న సమాచారాన్ని కార్యకర్తలు మలిశెట్టి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహంతో టిడిపి నేతలతో కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వున్న మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి నివాసాన్ని మలిశెట్టి ముట్టడించారు. కమిషనర్ బయటకు రావాలని డిమాండ్ చేశారు. మలిశెట్టి మండిపడుతూ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్నావా, వైసిపి కార్యకర్తగా పని చేస్తున్నావా అంటూ రెచ్చిపోయారు. ఫోన్లు చేస్తే ఎత్తవు, మున్సిపల్ కార్యాలయానికి వస్తే వుండవు ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు. తమ అధినేత చంద్రబాబు పర్యటన ఈ నెల 29వ తేది వుందని ఫ్లెక్స్‌లు కట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఐదు రోజుల ముందు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఏమి అక్కరలేదని ఫ్లెక్స్‌లు కట్టుకోమని చెప్పిన ఈ కమిషనర్ ఈ రోజు అడ్డు పడుతారా అని మలిశెట్టి మండిపడ్డారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వుండాల్సిన కమిషనర్ 12 గంటలకు ఇంట్లో వున్నారంటే ఈయన ఈ వైసిపి నాయకుడుగా పని చేయడానికి నిదర్శనమన్నారు. జీతం ప్రభుత్వం ఇస్తుందా...కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇస్తున్నాడా అంటూ నిలదీశారు. కావలి మున్సిపల్ కమిషనర్‌గా కోట్లలో సంపాదించావని త్వరలో అన్ని బయటపడతాయని హెచ్చరికలు చేశారు. నెలల తరబడి వైసిపి ఫ్లెక్స్‌లు పట్టణాన్ని ముంచి వేస్తుంటే ఈ కమిషనర్‌కు కనపడదా అంటూ దుయ్యబట్టారు. మా అధినాయకుడు వస్తుంటే వైసిపి ఫ్లెక్స్‌లు అడ్డం కట్టిస్తారా అంటూ మలిశెట్టి మండి పడ్డారు. కమిషనర్ నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనింది. నిమిష నిమిషానికి టిడిపి కార్యకర్తలు, మీడియా కమిషనర్ ఇంటి వద్దకు చేరుకున్నారు. పరిస్థితి చేయిజారుతుందన్న వాతావరణం నెలకొన్న తరుణంలో మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి నేను అలా అనలేదు ఫ్లెక్స్‌లు వేసుకోండి అని చెప్పడంతో సమస్య సమిసిపోయింది. ఇదే సమయంలో టిడిపి అగ్రనేతలు కూడా కమిషనర్‌కు హెచ్చరికలు చేసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. చంద్ర బాబు రాకతో కావలిలో టెన్షన్ వాతావరణం నెలకొనిందన్న ప్రచారం సాగుతోంది. కమిషనర్ ఇంటి ముట్టడి కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాలగురుస్వామి, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్, గొట్టిపాటి రాము, తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కాశీవిశ్వేరుడి సేవలో అఘోరాబాబా



సంగం డిసెంబర్ 26 ప్రభాతవార్త సంగం తిరమన కొండపైన కొలువైవున్న శ్రీరాజరాజేశ్వరీ సమేత శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి జ్ఞాన పీఠంలో హిమాలయాల నుండి వచ్చిన అఘోరబాబాలు కాశీవిశ్వేశ్వరుడ్ని అభిషేకించారు. పీఠాధిపతి రాజరాజేశ్వరనాందస్వామితో ఆద్యాత్మిక విషయాలు చర్చించారు. ప్రస్తుత ఆధునిక విధానంలో భగవంతుడికి దూరమౌతున్నారని, కేవలం కోరికలు కోరుకునేందుకే ఆలయాలకు వెళుతున్నారని స్వామిజి వివరించారు. పంచభూతాలను నవగ్రహాలను భూ మండలంలోని 84 లక్షల జీవరాసులను పరిపాలించేంది పార్వతీ పరమేశ్వరులని అందరు శివపార్వతులను దృష్టిలో వుంచుకొని ధర్మ భద్దమైన జీవితం గడపాలని సూచించారు. ప్రజలలో ఆధ్యా త్మిక భావాలను పెంచేందుకు సాదుసన్యా సులు, నిస్వార్ద జీవితంలో గడుపుచు సమాజానికి ఆదర్శంగా ఉంటారని వివరించారు. అఘోరాబాబాలు పూర్తిగా శివత త్వములో ఉంటారని అందుకని భారతదేశ యాత్ర చేస్తున్నట్లువి వరిం చారు. ఈకార్యక్రమంలో పలువురు పీఠాధిపతులు, సాధువులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**గుడ్లూరు, కందుకూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త** ఈనెల 28,29వ తేదీల్లో కందుకూరులో జరిగే టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. అలా వారి కళ్యాణ మండపం, ఎన్టీఆర విగ్రహ ప్రాంతాల్లో ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబునాయుడు వస్తున్నారని, వేలాదిగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కారయక్రమంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కొండపి ఎమ్మెల్యే డీబీవీ స్వామి, బనగానపల్లె మాజీ ఎమ్మెలేయ బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, నియోజకవర్గ ఇంచార్జీ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు దివి శివరాం, గుంటూరు మురళి, కన్నబాబు, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి, కందుకూరు పట్టణ, మండల పార్టీ అద్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు

## తుఫాన్ ప్రభావంతో పంటను నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**వింజమూరు, డిసెంబర్26ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో ఇటీవల వచ్చిన మాండూస్ తుఫాన్ వలన మెట్టప్రాంత రైతులు సాగుచేసినష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. సోమవారం వింజమూరు మండలంలో రైతులు సాగుచేసిన మినుము పంటను స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునే నాథుడే కరువయ్యాడన్నారు . ఒక హెక్టారుకు 50వేల రూపాయలు ఖర్చు చేసి మినుము పంటను సాగుచేస్తే పంట కోతదశకు వచ్చే సమయానికి ఈ అకాల వర్షంతో నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మెట్టపంటలతోపాటు ఉద్యానవన పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు .స్థానిక ఎమ్మెల్యే రైతులను కనీసం పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రైతులు సాగుచేసి నష్టపోయిన పంటలను పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వర్లు, జిల్లా టిడిపి కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు , పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మాజీ అధ్యక్షుడు గూడా నరసారెడ్డి, నాయకులు యారం కృష్ణయ్య, కొ ండపల్లి వెంకటేశ్వర్లు, ఆరి కొండ శ్రీనివాసులు, చల్లా మాల్యాద్రి , షేక్ మహబూబ్‌బాషా, బాదుల్లా తదితరులు పాల్గొన్నారు .

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు



**ఉలవపాడు, డిసెంబరు 26, ప్రభాతవార్త** స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని సబ్ కలెక్టర్ సోబిక హెచ్చరించారు. సోమవారం ఉలవపాడు మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వ హించిన స్పందన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అర్జీల దారులను అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు, సిబ్బంది అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని చెప్పారు. అర్జీలు పరిష్కరించుటలో కాలక్షేపం చేసినట్లు నా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూ సమస్యలు పెండింగ్లో పెట్టుకోరాదని గ్రామరెవెన్యూ అధికారులకు, గ్రామ సర్వేయర్లకు, రెవెన్యూ సిబ్బందికి సూచించారు. మొత్తం 16అర్జీలు సమర్పించడం జరిగిందన్నారు. మండల తహశీల్దార ఎండిహుస్సేన్, ఎంపీడీఓ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక పింఛను రద్దు నోటీసు ఉపసంహరించుకోవాలి



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** వృద్ధులు, దివ్యాంగులు, వితంతవులు, చేనేత కార్మికులకు ఇస్తున్న సామాజిక పింఛన్లు జిల్లాలో 25వేల మందికి రద్దు కానున్నాయి. ఇంటి కొలతలు, విద్యుత్ బిల్లులు కారణాలుగా చూపుతూ అర్హత నిరూపించుకోవాలని ప్రభుత్వం వలంటీర్ల ద్వారా చెబుతుంది. దాదాపు వయసు పైబడిన పింఛనుదారులు పని చేసుకుని బతుకుదామంటే శక్తి చాలదు. అనారోగ్యంపాలైతే సహాయం చేసేవారు లేరు. అటువంటి అర్హులు నేడు సామాజిక పింఛన్లు కోల్పోతున్నారు. జగన్ సర్కార్ అధికారంలోకి రావడం కోసం చేసిన వాగ్దానాల మేరకు నవరత్నాలు ప్రధానమైన సామాజిక భద్రతా పించనుదారులను మానసిక ఆందోళనకు గురి చేయడం తగదు. గ్రామాలలో అనాదిగా ఉంటున్న గృహాలకు హౌస్ హోల్డింగ్ మ్యాపింగ్, విద్యుత్ బిల్లులు సాకుగా చూపించి సామాజిక పింఛను రద్దు చేయవద్దని బీజేపీ డిమాండ్ చేస్తుంది.

## వెంగారెడ్డిపాళెంలో ఉచిత కంటి వైద్యశిబిరం



**సంగం డిసెంబర్ 26 ప్రభాతవార్త:** సంగం మండలంలోని వెంగారెడ్డిపాళెం గ్రామంలో పంచాయితీ కార్యాలయం నందు సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆద్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సౌజన్యంతో స్వర్ణభారతి ట్రస్టు వారు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షలలో 66 మంది పరీక్షలు చేయగా 25 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కావడంతో వారికి ఆపరేషన్ల చేయించనున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి తమ గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్టు సిబ్బంది ,వాలింటర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ అద్లెటిక్స్ పోటీలకు గంగపట్నం విద్యార్దులు ఎంపిక



**ఇందుకూరుపేట డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఇందుకూరుపేట మండలం గంగపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్దులు బీహార్‌లో జనవరిలో నిర్వహించే జాతీయ అద్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చలపతి తెలియజేశారు.ఈనెల 24న ఏసి సుబ్బారెడ్డి స్టేడియం నెల్లూరు లో నిర్వహించిన నేషనల్ ఇంటర్ డిస్టిక్ జూనియర్ అద్లెటిక్స్ మీట్‌లో గంగపట్నం జిల్లా ఉన్నతపాఠశాల విద్యార్దులు అద్లెటిక్‌లో విజయం సాధించినట్లు తెలిపారు. అండర్ -16 విభాగంలో షాట్‌పుట్‌లో షేక్ అఫ్రీన్ మొదటి స్దానం సాధించగా,జావెలిన్‌లో రెండో వస్దానం సాధించింది,షేక్ జబీనా 16 వందల మీటర్ల రన్‌లో మొదటి స్దానం సాధించగా షేక్ చేషియాభాను 6 వందల మీటర్ల రన్‌లో రెండో స్దానం సాధించారని,లాంగ్‌జంప్‌లో రెండో స్దానం సాధించారని తెలిపారు.అండర్ -14 లో బ్రాడ్‌జంప్ ఏ విభాగంలో పి.హిందు మొదటి స్దానం,హైజంప్‌లో రెండోవస్దానం సాధించినట్లు వివరించారు.జాతీయ రికార్డులకు అర్హత సాధించిన షేక్ అఫ్రీన్ మరియు పి .హిందు జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.వీరు జనవరి 12 నుండాఇ 14 వరకు బీహార్ రాజధాని పాట్నాలో జరిగే జాతీయ అద్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్బంగా పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేసి ఎంపికైన క్రీడాకారులను ,శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్‌ను,ప్రధానోపాధ్యాయులు ,పాఠశాల తల్లుల కమీటి,చైర్మన్ కె గోపి,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినులు అభినందనలు తెలిపారు. జాతీయస్దాయిలో క్రీడలలో విజయంసాధించారని సమావేశంలో ఆశీర్వదించారు.

## మా పింఛన్లు తొలగించొద్దు

**అల్లూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త:** అల్లూరు మండలంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం కింద పెన్షన్ పొందుతున్న 316 మంది లబ్దిదారులకు సచివాలయాల నుండి పెన్షన్లు తొలగిస్తున్నట్లు నోటీసులు రావడంతో మా పెన్షన్లు తొలగించవద్దంటూ వారు గగ్గోలు పెడుతున్నారు.మండలంలోని అన్ని సచివాలయాల్లోని వృద్దాప్య, వితంతు, ఒంటరి మహిళలకు వెయ్యి అడుగులు ఇంటి స్థలం ఎక్కువుగా వున్నా, కారు కలిగి వున్నా, విద్యుత్ వినియోగం 300 యూనిట్లు మించి వున్నా పెన్షన్లు తొలగిస్తున్నామని నోటీసులు అందడంతో మోపూరు సచివాలయం వద్ద 52 మంది లబ్దిదారులు అధికారులతో వాదోపవాదాలకు దిగారు. గతంలో ప్రభుత్వం వారు 18 అంకణాలు ఇంటి స్థలం కేటాయించి దాంట్లో పక్కా గృహాన్ని ప్రభుత్వం నిర్మిస్తే ఇప్పుడు 13 అంకణాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పెన్షన్ మీదే ఆధారపడి బతుకుతున్న మాకు నోటీసులు అందజేయడం సరికాదన్నారు. 15 రోజుల గడువు లోపల పరిశీలించి తగు న్యాయం చేస్తామని అధికారులు తెలిపారు.

## వంగవీటి మోహన్‌రంగా సేవలు చిరస్మరణీయం



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** వంగవీటి మోహన్‌రంగా సేవలు చిరస్మరణీయమని వివిధ పార్టీలకు చెందిన కాపు నేతలు తెలిపారు. కావలి పట్టణ కారొనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో సోమవారం వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సభ జరిగింది. కాపు నేత దేవరకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మెగాస్టార్ అభిమాన సంఘాల నాయకుడు ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్,జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, కాపునాడు కావలి నియోజకవర్గ అధ్యక్షులు బండారు మహేష్‌నాయుడు, వైసిపి నేతలు మండలి కృష్ణారావు, నాగిశెట్టి మాలకొండయ్యనాయుడు, కాపు నేతలు అళహరి కొండయ్య, కుమార్, తదితర కాపు నేతలు పాల్గొని మాట్లాడారు. కావలి పట్టణంలో వంగవీటి మోహన్‌రంగా విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

## దివ్యాంగుల కడుపు కొట్టిన జగన్‌రెడ్డి బాగుపడడు !



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** దివ్యాంగుల పెన్షన్లను తొలగిస్తూ నోటీసులు ఇచ్చి కడుపుకొట్టిన సియం జగన్‌రెడ్డి బాగుపడడని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, టిడిపి దివ్యాంగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు శాపనార్ధాలు పెట్టారు. దివ్యాంగుల పెన్షన్ల రద్దును నిరసిస్తూ సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై దివ్యాంగులు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోను పోలీసులు అడ్డుకోవడంతో మండవ మండిపడ్డారు. సమాజంలో దివ్యాంగులు కూడా మనుషులేనన్న భావనతో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు పెన్షన్ సౌకర్యం కల్పించారన్నారు.ఈ పెన్షన్‌ను పెంచుకుంటూ మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడులు కొనసాగించి దివ్యాంగులను ఆదుకున్నారన్నారు. సియం జగన్‌రెడ్డి పాలనలో రకరకాల కుంటి సాకులు చూపిస్తూ దివ్యాంగుల పెన్షన్ల రద్దుకు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఈ సైకో సియం పాలన అంతమవుతుందని, ఈ దివ్యాంగుడి శాపాలు తగులుతాయని హెచ్చరికలు చేశారు. పోలీసులు తమ రాస్తారోకోను భగ్నం చేశారన్నారు. జనవరి మాసంలో 500 పైచిలుకు వికలాంగులతో రాస్తారోకో చేపడతామని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. వికలాంగుల కడుపులు కొడితే బాగుపడరన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ చేసిన ప్రేమసాగర్‌రెడ్డి

వెంకటాచలం, డిసెంబరు 26, ప్రభాతవార్త: ఉత్తర అమెరికా తెలుగు సమితి వైద్య నిపుణులు డాక్టర్ ప్రేమసాగర్‌రెడ్డి తాను చదువుకున్న పాఠశాలను సోమవారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక గ్రామస్థులతో కలిసి పర్యటించారు. విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ చేసి విద్యాసామగ్రి కింద విద్యార్థులకు విద్యాకిట్‌లను అందజేశారు. త్వరలో నిడిగుంటపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు నూతనంగా జూనియర్ కళాశాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రేమసాగర్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రానికి పట్టిన ఖర్మని వదలకొట్టేందుకు వస్తున్న చంద్రబాబుని ఆశీర్వదించండి !



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన ఖర్మని వదిలించేందుకు, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ నెల 29వ తేది కావలి పట్టణానికి విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికి ఆశీర్వదించాలని టిడిపి నేతలు విజ్ఞప్తి చేశారు. కావలి టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాసులరెడ్డి, నెల్లూరు మాజీ మున్సిపల్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్, పార్టీ సీనియర్ నాయకురాలు తాళ్ళపాక అనూరాధ, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు పాల్గొని మాట్లాడారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను,అక్రమాలను, దోపిడీలను, దాడులను అరికట్టే సమయం ఆసన్నమైందని, ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు, మాట్లాడేందుకు చంద్రబాబు కావలికి వస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలందరూ తండోపతండాలుగా తరలివచ్చి కావలి పట్టణ పొట్టి శ్రీరాములు సెంటర్‌లో జరిగే చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించేందుకు ప్రజలు మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలన్నారు. కావలి ప్రాంతంలో అక్రమ లేఅవుట్లు, ప్రభుత్వ స్థలాల కబ్జా, తప్పుడు కేసులు,దాడులు, అక్రమాలు, అవినీతి పేట్రేగిపోతుందన్నారు. ప్రజలు వైసిపి నాయకుల అరాచకాలకు తట్టుకోలేక అసంతృప్తులతో వున్నారన్నారు. జగన్‌రెడ్డి ఆడుతున్న మైండ్‌గేమ్ ప్రజలకు తెలిసిపోయిందన్నారు. సంక్షేమ పథకాలు రద్దు చేస్తూ జగన్‌రెడ్డి వెళ్తున్నారన్నారు. కుంటి సాకులతో పెన్షన్లు, రేషన్‌కార్డులు తొలగిస్తున్నారన్నారు. ప్రజలు ఈ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుతూ చంద్రబాబుకు స్వాగతం పలకాలన్నారు.ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ రాజానాయుడు, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు తిరుమలనాయుడు, నెల్లూరు పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు రేవతి, టిడిపి నేతలు మన్నెం పెంచలనాయుడు, దరిశి హరికృష్ణ, చవల రామకృష్ణ, ఉప్పుటూరి బాలగురుస్వామి, సయ్యద్ మొయిద్దీన్, నారా శ్రీనివాసులనాయుడు, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత శాంసన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** కావలి పట్టణ 12వ వార్డు వైసిపి నేత దావులూరి శాంసన్‌ను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. శాంసన్ రెండో కుమారుడు ఇటీవల మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సోమవారం శాంసన్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నేతలు కుందుర్తి కామయ్య, కనమర్లపూడి నారాయణ, మాల్యాద్రి, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జెవివి క్యాలెండర్ ఆవిష్కరణ



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త:** కావలి పట్టణ రవి నర్సింగ్ హోమ్‌లోని సమావేశ మందిరంలో సోమవారం జెవివి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, కార్యదర్శి ఎస్.కె.ఖాదర్‌బాషా, కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, మురళీకృష్ణ, దామిశెట్టి సుధీర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు. జెవివి ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలను వివరించారు. కొత్త రకం కరోనా వైరస్ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## దక్షిణకాలువకు గండి



**చేజర్ల,డిసెంబర్26ప్రభాతవార్త:** చేజర్ల మండలంలోని పలు ప్రాంతాలకు సాగునీటిని అందించే సోమశిల దక్షిణకాలువకు చేజర్ల సమీపంలో సోమవారం ఉదయం గండిపడింది. చేజర్ల చెరువుకు సాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఈకాలువకు వంగవరుగు రామకృష్ణారెడ్డి పొలం సమీపంలో ఈ గండి పడింది. నీరంతా వృధాగా పోవడంతోపాటు పంట పొలాలు ముంపుకు గురవుతాయని రైతులు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే ఇన్‌చార్జ్ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్‌కుమార్ సంఘటనా స్థలానికి వెళ్ళి పరిస్థితిని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు . కాలువకు విడుదలయ్యే నీటిని ఆపివేసి గండిపూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఎట్టకేలకు ఈ కాలువ కు విడుదలయ్యే నీటిని తగ్గించడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. త్వరితగతిన గండిని పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు.

## మాముడూరులో ఉచితవైద్య శిబిరం

**చేజర్ల,డిసెంబర్26ప్రభాతవార్త:** చేజర్ల మండలం మాముడూరులో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు బొల్లినేని కృష్ణయ్యనాయుడు , కిమ్స్ హాస్పెటల్ అధినేత డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావ్, ప్రముఖ కాంట్రాక్టర్ బొల్లినేని శీనయ్య నాయుడుల తల్లి బొల్లినేని వెంకమ్మ వర్ధంతి సందర్భంగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాముడూరు పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు వైద్య శిబిరానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రముఖ గుండెవైద్యనిపుణులు డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావ్ మాట్లాడుతూ స్వగ్రామమైన మాముడూరులో నెలకు ఒకసారి ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామీణప్రాంతాల్లో వైద్యం అందడం కష్టతరంగా ఉంటుందని కావున ప్రతినెలా ఉచితంగా వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వెంకమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బొల్లినేని హాస్పెటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్ళూరి గిరినాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నపాటి వర్షానికి ఉరుస్తున్న తహసిల్దారు కార్యాలయం.



**కొడవలూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త :** 30 ఏళ్ల చరిత్ర కలిగిన భవననిర్మాణం కొడవలూరు మండల తహసిల్దారు కార్యలయం, అయితే అప్పుడప్పుడు స్లాబ్ పెచ్చులు రాలిపోవడం, ఇటీవల్ల వరుస తూఫాన్ ప్రభావంతో, భారీ వర్షాల కారణంగా మరింత కార్యాలయ భవనం దెబ్బతిన్నడంతో, చిన్నపాటి వర్షానికి కార్యాల యం గదులు ఉరుస్తుండడం జరుగుతుంది. దీని కారణంగా తహసిల్దారు కార్యాలయంలోని సిబ్బంది ఇబ్బందులకు గురి కావడం జరుగుతు ంది. ఈ విషయమై మండల తహసిల్దారు ఇ. రమాదేవిని ప్రభతవార్త అడుగగా ఆరు నెలల క్రితమే నూతన భవన నిర్మాణానికి అంచనా నివేదికను పై అధికారులకు పంపిచడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై పై అధికారులు సానుకూలంగా స్పందిచారని తెలిపారు.

## “వంగవీటి రంగా” కు జనసేన ఘననివాళి



**నెల్లూరు,డిసెంబరు26 ప్రభాతవార్త-విద్య:** జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని స్థానిక సుబేదారుపేటలో స్వర్గీయ వంగవీటి మెహన్‌రంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు రంగా చిత్రపట్టానికి పూలమాలలు నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు బడుగు బలహీనవర్గాల ప్రజలు స్వేచ్ఛగా బ్రతికేందుకు ఎవరి దయాదక్షన్యాలను అవసరం లేదని నిఫూరించిన నాయకులు రంగా అని కొనియాడారు. బలహీన వర్గాలకు చెందిన వారికి జరిగే అన్యాయాలను ఎదిరించి పేదల పక్షాన నిస్పక్షపాతంగా నిలిచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. విద్యార్థి దశనుండే ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం కోసం ఉత్తమమైన ఆలోచనలను వంగవీటి చేసేవారని పేర్కొన్నారు. ఎక్కడఅన్యాయం జరిగితే అక్కడకి వచ్చి బాధితుల పక్షాన పోరాటడంతో రంగాకు ప్రజల్లో అనతికాలంలోనే ప్రేమాదరణలు పెరిగిపోయాయని, ఆయన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేని కొందరు ఆయనను బలితీసుకోవటం విచారకరమన్నారు. బడుగుల కోసం రంగా చేసిన కృసి స్పూర్తిదాయకమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయమంట కుటుంబ పాలనా సాగుతుందని ఇటువంటి చర్యలకు ఎదిరించి నిలబడి ప్రజలకు న్యాయం చేస్తే సత్తా తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కే ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలు పడుతున్న కష్టాలకు ప్రభుత్వ అసమర్ధ పాలనే కారణమన్నారు. పెన్షన్ల పెంపును ప్రకటించిన రెండు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా వేల మంది పేదల పెన్షన్లు తీసివేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు.ఈ దురా ర్మగపు పాలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, రానున్న ఎన్నికల్లో తమ పార్టీకి ప్రజలు ఓటు వేసి అధికార వైకాపాకు బుద్దిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదిరాజు అశోక్, కెఆర్‌పిఆర్‌ఓ పసుమర్తి కిషోర్, భవిశెట్టి కిషోర్, భక్తవత్సలం, సుధామాధవ్, వంశీ, రఘు, శివ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం

**విడవలూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త:** విడవలూరు మండలంలోని చెలికల గ్రామంలో వెలసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణ మండపాన్ని విశేష పుష్పాలతో అందంగా అలంకరించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గోని స్వామి వారిని దర్శించుకొని పరవశించారు.



## వైఎస్ఆర్ పింఛను కానుక పథకం

**నెల్లూరు అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ పింఛను కానుక పథకం కింద శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రతి నెలా 3,04,272 పింఛన్లను పంపిణీ చేయుచున్నారని, సాధారణంగా సిక్స్ స్టాఫ్ వాలిడేషన్‌లో భాగంగా 12,806 పింఛనుదారులకు వారి అర్హతలను ధ్రువీకరించుకోవాల్సి ందిగా కోరుతూ నోటీసులు జారీ చేయబడ్డాయి. పింఛనుదారులకు వారి అర్హతకు సంబంధించి ధ్రువీకరణ పత్రం నష్టపరిహారం సంబంధిత సచివాలయంలో అందజేసినయోడల ఎంపీడీవో, ఎంపీఎల్ కమిషనర్లు విచారణ జరిపి అర్హులైన పింఛనుదారులకు అందరికి పింఛన్లు కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు. నోటీసులు జారీ చేసిన పింఛనుదారులకు కూడా జనవరి నెలలో పింఛను మొత్తం రూ.2750 పంపిణీ చేయబడునని డీఆర్‌డీఏ సాంబశివరావు తెలిపారు.



## ఎన్‌హెచ్‌ఎం వైద్య పోస్టుల భర్తీకి చర్యలు

**నెల్లూరు డిసెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) విభాగం కింద వైద్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నామని డీఎంహెచ్‌ఓ ఎం.పెంచలయ్య సోమవారం ఒ ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్టు విధానంలో పీడియాట్రిషన్ పోస్టులు-02, టెలిమెడిసిన్ హబ్ ఆత్మకూరులో-01, డైస్ సెంటర్ ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో -01, జనరల్ మెడిసిన్-01 పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 27 నుండి జనవరి 2లోపు తమ ధరఖాస్తునకు అన్ని సర్టిఫికేట్లను జతచేసి జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో అందచేయాలని కోరారు. వివరాలు, ధరఖాస్తు కోసం ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపీ.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంటు అనే వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలని కోరారు.

## ప్రేమసాగర్‌రెడ్డిని సన్మానించిన కుంచె



**వెంకటాచలం, డిసెంబరు 26, ప్రభాతవార్త:** అమెరికాలో వైద్యరంగంలో అనితర సాధ్యుడిగా పేరు గాంచిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ప్రేమసాగర్‌రెడ్డిని వెంకటాచలం మండల భాజపా అధ్యక్షులు కుంచె శ్రీనివాసులుయాదవ్ సన్మానించారు. ప్రేమసాగర్‌రెడ్డి నెల్లూరు పర్యటనలో భాగంగా సోమవారం తన సొంత స్వగ్రామమైన వెంకటాచలం మండలంలోని నిడిగుంటపాళెం గ్రామానికి చేరుకున్నారు. నిడిగుంటపాళెం హైస్కూల్ వద్ద ప్రేమసాగర్‌రెడ్డిని కుంచె శ్రీనివాసులుయాదవ్ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కుంచె శ్రీనివాసులును గ్రామంలో విషయాల గురించి ప్రేమసాగర్‌రెడ్డి ఆరా తీశారు.

## ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ



**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ట్యాబ్‌లను విద్యార్థులు డిజిటల్ తరగతుల కోసం వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయి విద్యనందించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ ఠాగూర్, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యాకమిటీ ఛైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌నగర్ మోడల్ కాలనీలో పేదలకు వస్త్రదానం, అన్నదానం



**కావలి రూరల్, డిసెంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణం అంబేద్కర్‌నగర్ మోడల్ కాలనీలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా టిడిపి నాయకులు మైనంపాటి జగదీష్, మంజుల దంపతుల ఆధ్వర్యంలో పేదలకు వస్త్రదానం, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం జీసెస్ గాస్పెల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ డాక్టర్ మైనంపాటి యేసురత్నం మాట్లాడారు. క్రిస్మస్ పర్వదినం రోజున పేదలు సంతోషంగా వుండాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఏసుక్రీస్తు బోధనలు వినిపించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మైనంపాటి సోదరులు, కాలనీ వాసులు, క్రైస్తవ పాస్టర్లు, పెద్దలు పాల్గొన్నారు.

## అన్ని పొలాలకు ఈక్రాప్ చేసి రసీదు ఇవ్వాలి



**కావలి రూరల్, డిసెంబరు 26 ప్రభాతవార్త** రైతులకు అవసరమైన ఈక్రాప్‌ను అన్ని పొలాలకు చేసి రసీదును ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి కోరారు. కావలి మండల, జలదంకి మండల వ్యవసాయ కార్మిక సంఘం కమిటీల ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడారు. ఈక్రాప్ నమోదు అయితేనే రైతులకు రైతు భరోసా, సున్నా వడ్డీ, విత్తన సబ్సిడీ, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, పంట రుణాలు, చివరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పంటలు రైతులు అమ్ముకోవాలన్నా ఈక్రాప్ అత్యంత అవసరమని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందన్నారు. అయితే క్రింది స్థాయిలో ఈక్రాప్ పారదర్శకత ప్రశ్నార్థకంగా తయారైందని తెలిపారు. ఇవన్ని పొందాలంటే ఈక్రాప్ రసీదులు జారీ చేయాల్సి వుండగా అటువంటి ప్రక్రియ ఎక్కడ కూడా కనిపించడం లేదని కావున రైతులకు, కౌలు రైతులకు ఈక్రాప్ నమోదుచేసి చెప్పిన పథకాలు అన్ని కూడా వర్తింపజేయాలని ఈక్రాప్ రసీదు ఇవ్వాలనికోరారు. రైతు సంఘం కావలి మండల అధ్యక్షులు పి.సీతారామయ్య, జలదంకి కమిటీసభ్యులు యానాదయ్య, రైతులు పాల్గొన్నారు.

## మాజీ సియం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి



**కావలి రూరల్, డిసెంబరు 26 ప్రభాతవార్త** ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణానికి ఈ నెల 29వ తేది విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. కావలి మండలం చౌదరిపాళెం గ్రామ టిడిపి నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్న ఈ పరిస్థితిలో ప్రతి ఇంటి నుండి తప్పనిసరిగా ఒకరు చంద్రబాబునాయుడు పర్యటనలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, చౌదరిపాళెం తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల రాంబాబు, గొంది చందన్‌చౌదరి, గొంది వెంకటేశ్వర్లు, మండవ వాసు, పోకూరి రాంబాబు, మండవ శ్రీధర్, చిడిపోతు వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో తెదేపాకు అధికారం ఖాయం



**వలేటివారిపాలెం డిశంబరు 26, ప్రభాతవార్త** ఈ రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు రావాల్సిందేనని నెల్లూరు పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ అన్నారు. చంద్రబాబుకు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని మేదావివర్గం ఇప్పటికే గుర్తించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి అసమర్ధ పాలనతో రాష్ట్రాభివృద్ధి తిరోగమనంలోకి వెళ్లిందన్నారు. పించన్లు కోత, నిత్యావసర ధరలు, ఆర్టీసీ చార్జీలు పెరుగుదల తదితర అంశాలతో పల్లె ప్రాంత ప్రజలు విసిగిపోతున్నారని ఆయన విశ్లేషించారు. ఈ నేపద్యంలో రానున్న ఎన్నికల్లో తెదేపాకు అదికారం ఖాయమని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడే ఈ రాష్ట్రానికి సుపరిపాలన అందించగల సమర్థులన్నారు. సంక్షేమఫలాలు అమలు విషయంలో లబ్దిదారులను తీవ్ర ఇబ్బందులుపెడుతున్నట్లు తెలిపారు. పించను తొలగించడానికి సవాలక్ష కొర్రీలు వెతుకుతున్నారన్నారు. గతంలో ఇస్తున్న పించన్లను అర్హతలేదంటూ తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేకుంటే ఎందుకు మంజూరు చేశారని ప్రశ్నించారు. అపుడున్న అర్హత ఇపుడేమయిందన్నారు. వృద్దులు, వికలాంగుల పించన్లు తీసివేయడం దారుణమన్నారు. పండుటాకుల శాపనార్దలకు జగన్ బలైపోతాడని అన్నారు. అదే విధంగా ఆర్టీసీ చార్జీలు పెట్రో ధరలు మునుపెన్నడూ లేనంతగా పెంచారన్నారు.

**చంద్రబాబు పర్యటన జయప్రదం చేయాలి.** తెదేపా అధినేత మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 28న కందుకూరు రానున్నట్లు రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు బారీగా తరలి రావాలని కోరారు. 'రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో' బాగంగా ఆయన కందుకూరులో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. తద్వారా చంద్రబాబుకు మద్దతు ప్రకటించాలని సూచించారు. 28 వ తేదీ మద్యాహ్నం నుంచి సాయంకాలం వరకు చంద్రబాబు ర్యాలీ, పర్యటన ప్రసంగం ఉంటుందన్నారు. రాత్రికి కందుకూరు ఆలా వారి కళ్యాణమండపంలో బస చేయనున్నట్లు రాజేష్ తెలిపారు.

## మండలంలో తెదేపా సుడిగాలి పర్యటన



**వలేటివారిపాలెం డిశంబరు 26, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటనకు బారీగా ప్రజలు తరలి రావాలని కందుకూరు తెదేపా ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. తెదేపా అమలుచేస్తున్న 'రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో' బాగంగా ఆయన ఈ నెల 28న కందుకూరులో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఆయన మాజీ ఎమ్మెల్యే డా॥ దివి శివరామ్, మండలపార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహంతో కలిసి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. వలేటివారిపాలెం పార్టీ కార్యాలయం నుంచి పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులుతో కలిసి బంగారక్కపాలెం, అమ్మపాలెం, కాకర్లపాలెం, చుండి, అయ్యావారిపల్లె, పోలినేనిచెరువు, మాలకొండ, అంకభూపాలపురం, ఉప్పలపాడు, కొండసముద్రం, కూనిపాలెం, పోకూరు, శాఖవరం, శింగమనేనిపల్లె తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలను చంద్రబాబు పర్యటనకు హాజరయ్యేందుకు అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల ఆయనకు ఘనంగా స్వాగతించారు. క్రిస్టమస్ పండుగ దృష్ట్యా కాకర్లపాలెం చర్చిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. చుండి అంకమ్మదేవాలయంలో డాక్టర్ శివరామ్ పూజలు చేశారు. శింగమనేనిపల్లె తెదేపా నేత అత్తోట వెంకటేశ్వర్లుతోపాటు పలువురు తెదేపా నేతలను స్వాగతించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలన అరాచకమన్నారు. అన్నిరంగాలలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి అసమర్ధపాలన వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు విషయాలు ప్రజలతో ప్రత్యక్షంగా వివరించెందుకు కందుకూరు వస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనకు ప్రలు బారీగా తరలిరావాలని కోరారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలకొండ దేవాలయ మాజీ ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, తెదేపా నేతలు మాదాల లక్ష్మినరసింహం, నవులూరి రాజారమేష్, కాకుమాని ఆంజనేయులు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఘట్టమనేని చెంచురామయ్య, మాజీ ఎంపీటీసీ వలేటి నరసింహం, కాకుమాని హర్ష, సాధు చెన్నకేశవులు, నల్లబోతుల అంకయ్య, కామినేని వీరయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి



**కోవూరు, డిసెంబరు26 ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపుల ఆరాద్య దైవం దివంగత వంగవీటి మోహన్‌రంగా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కోవూరు మండల స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదిరాజు అశోక్‌కుమార్ తెలిపారు. కోవూరులోని ఎన్జీవో సమావేశ మందిరంలో సోమవారం వంగవీటి మోహన్‌రంగా 34వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగా జీవితం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే నిరంతరం కృషి చేశారన్నారు. అటువంటి మహనీయుని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం కోవూరు నియోజకవర్గ రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నేత జి. మల్లికార్జున, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కిషోర్, ఐటీ కోఆర్డినేటర్ ఎన్. శివకృష్ణ, జలజీవన్ మిషన్ వైస్ ఛైర్మన్ వి. రాధాకృష్ణ, టీడీపీ నాయకులు సూరిశెట్టి శ్రీనివాసులు, వి. మధుసూదన్‌రావు, సీహెచ్ దిలీప్, సుధాకర్, ఎన్. సాయికృష్ణ, జి. చక్రవర్తి, పి. హితేష్‌కుమార్, పి. తన్మయ్, ఆర్. కోమల్‌రాజ్, పవన్‌సాయి, రవితేజ, రామిశెట్టి బ్రదర్స్, పెద్ది బ్రదర్స్, రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ నేతకు పరామర్శ



**కోవూరు, డిసెంబరు26 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ బండారు మాన్యంకు చెందిన దవనం ప్రభాకర్ సతీమణి సరోజనమ్మ మృతిచెందారు. ఆమె మృతదేహాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు, డిసెంబరు26 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఇటీవల పలు కారణాల మూలంగా తొలగించిన పింఛన్ల పున:పరిశీలన కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఆయన వెల్‌ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ప్రధాన ఆశయమని, ఆదిశగా గ్రామ సచివాలయ ఉద్యోగులు ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా స్పందనలో వచ్చే అర్జీలకు తగు పరిష్కారాన్ని చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో మండలంలోని 16 సచివాలయాల సంక్షేమ వెల్‌ఫేర్ అసిస్టెంట్లు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, డిసెంబరు26 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో స్వామివారికి సోమవారం ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బి. సురేష్, ధర్మకర్తల మండలి సభ్యులు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, రుత్వికులు సుబ్బయ్య స్వామి, మురళీస్వామి, వంశీ స్వామి, భక్తులు ఉన్నారు.

## దళిత, గిరిజనుల భూములను ఆక్రమించే భూ కబ్జాదారుల భరతం పడదాం



**నెల్లూరు టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు అంబాపురం అరుంధతీయవాడలో దళితుల ఆధీనంలో ఉన్న పొలాలను కొందరు భూకబ్జాదారులు ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వారి ఆగడాలను సహించేది లేదని అవసరమైతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని సీమాంధ్ర ఎమ్మార్పీయస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య మాదిగ హెచ్చరించారు. నెల్లూరు నగరంలోని కొండాయపాళెం గేటు సెంటర్ వద్ద గల అంబేద్కర్‌భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల, గిరిజనుల భూములను ఆక్రమించే భూకబ్జాదారుల భరతం పడతామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. నెల్లూరు గ్రామీణంలోని అంబాపురం అరుంధతీయ వాడలోని ఇండ్ల పెంచలయ్య, పెంచలనరసయ్య, చిరంజీవిలకు చెందిన పొలాన్ని కొందరు భూ ఆక్రమణదారులు ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 52 సంవత్సరాల క్రితం నుంచి ఈ భూమిలో మాదిగలు సాగు చేసుకుంటున్న పొలాన్ని ఇప్పుడు భూమి విలువలు పెరగడంతో ఆ యా భూములను ఆక్రమించేందుకు భూకబ్జాదారులు అడ్డదారులలో భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన వివరించారు. అంబాపురం సర్వే నెంబరు 1-111ను ఏకంగా ఆ సర్వే నెంబరును మార్చి మాదిగలు సాగు చేసుకుంటున్న పొలాన్ని ఆక్రమించేందుకు అధికారులను సైతం మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. అంబాపురంలో ఈ పొలాల సమస్యపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఆర్డీవోల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. బడా నాయకులు ప్రభుత్వ భూమిని యధేచ్ఛగా ఎకరాల కొద్ది ఆక్రమించుకుని చలామణి అవుతున్నారని, వీరిపై ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకోవడంలేదన్నారు. మన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు మాట్లాడుతూ దళిత, గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన నివాస స్థలాలు, వ్యవసాయ భూములు అన్యాక్రాంతమవుతున్నా అధికారిక చర్యలు లేవన్నారు. దళిత, గిరిజనుల జీవనాధారమైన భూములపైనే కబ్జాదారుల కన్ను పడుతుందన్నారు. తమ భూముల జోలికి వస్తే చూస్తూ ఉండలేమని తగిన విధంగా బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నేతలు బద్దిపూడి వెంకటరావు, తాటిపర్తి రఘు, ఇండ్ల మురళీ, ఇండ్ల చిరంజీవి, చీకుర్తి ఢిల్లీ రావు, తాడిపర్తి రమేష్, గుంటి విశ్వనాథ్, పల్లాల మల్లికార్జున్, పల్లాల సునీత తదితరులు పాల్గొన్నారు.

## తెరచుకున్న పెట్రోల్ బంకు- ప్రజల హర్షం



ఉదయగిరి డిసెంబర్ 26 ప్రభాతవార్తఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని భారత్‌పెట్రోలియం పెట్రోల్ బంకు కొత్తయాజమాన్యంద్వారా మరలా అందుబాటులోకి వచ్చిందని యాజమాన్యం తెలిపారు. ఇటీవల ఈ పెట్రోల్ బంకులో ఆయిల్ లేకుండా ఉన్నిందిఈ పెట్రోల్ ఆప్రాంతానికి ఒక్కటే కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయం వార్తలో కథనం వ్రాయడం జరిగింది. కొత్తయాజమాన్యంతో బంకును తిరిగి అన్ని వసతులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతు గత కొన్ని రోజులుగా మూతబడియున్న పెట్రోల్ బంకును పూర్తి వసతులతో వినియోగదారులకు అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. 24 గంటలు పెట్రోల్ ,డీజల్ అందుబాటులో ఉండేటల్లు చర్యలు తీసుకోన్నట్లు చెప్పారు. ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైసిపి తీర్ధం పుచ్చుకున్నటిడిపి నాయకులు



**ఉదయగిరి డిసెంబర్ 26 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని దిలార్‌బావి వీధికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో వైఎస్ఆర్‌పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సిఎం జగన్ చేస్తున్న సంక్షేమపథకాలే ప్రతి పక్షాలను సైతం వైసిపి పార్టీలోకి వచ్చే విధంగా తోడ్పడుతున్నాయని తెలిపారు. సిఎం జగన్ చెప్పినట్లు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు రాబోయే రాజులలో వైసిపిని మరోసారి అధికారంలోకి తీసుకొని వచ్చే విధంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వక్స్‌బోర్డు అధ్యక్షులు గడియాల్సి యజ్దాని, ఉపసర్పంచ్ ముర్తుజా, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్దులకు ట్యాబ్‌లు పంపీణి



**ఉదయగిరి డిసెంబర్ 26 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామ జడ్‌పిహైస్కూల్‌లో 8 వ తరగతి విద్యార్దులకుగండిపాళెం గ్రామ సర్పంచ్ రాపల్లిభారతీ చేతులు మీదుగా ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతు 24 మంది విద్యార్దిని విద్యార్దులకు ట్యాబ్‌లు అందజేశామని అందులో బిజు సంస్దకు చెందిన సాంకేతికను జోడించి విద్యార్దులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమానికి పేరెంట్స్ కమీటి మెంబర్ షేక్ రియాజ్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు విద్యార్దులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బొల్లినేని



వింజమూరు, డిసెంబర్26ప్రభాతవార్త: వింజమూరులోని తెలుగుదేశంపార్టీ సానుభూతిపరులు, ఆత్మీయులు కుటుంబ సభ్యులను పోగొట్టుకొని ఆవేదనలో ఉండగా వారి కుటుంబాలను ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు సోమవారం వారి నివాసాలకు వెళ్ళి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నాయకుడు గంగిశెట్టి రత్నయ్య గంగిశెట్టి లలిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈసందర్భంగా వారి స్వగృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లలిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యర్రబల్లిపాళెంలోని మండల పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి బంధువు అయిన బయపురెడి కేశవులురెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు దంతులూరి వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, యారం కృష్ణయ్య, కోడూరు నాగిరెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, గురజాల వాసు, ఆరికొండ శ్రీనివాసులు, షేక్ మహబూబ్‌బాషా, ఎం.ఎస్.నాయుడు, షేక్ బాదుల్లా, పాములపాటి మాల్యాద్రి, తిరుపతాచారి, సి.హెచ్.వెంకటేశ్వర్లు , గంగిశెట్టి హజరత్తయ్య, గంగిశెట్టి సుధాకర్, గంగిశెట్టి కామేశ్వరరావ్, గంగిశెట్టి రాంప్రసాద్, కొప్పర్తి రమణయ్య, కొండా సుధాకర్, కటకం హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలి



**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు మరింత సేవలందించే విధంగా ఏర్పాటు చేయబడ్డ సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. బోగోలు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం నూతనంగా పార్టీ నియమించిన సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో అందించేందుకు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ రూపొందించినట్లే ప్రజల సమస్యలను తెలుసు కునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయాల పరిధిలో ముగ్గురు పార్టీ కన్వీనర్లను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు ఇద్దరు గృహ సారధులు కూడా నియమించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరంతా వార్డు వాలంటీర్లను వెంట పెట్టుకొని ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు వారి వెన్నంటే వుండి సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యల్ని మండల స్థాయి, జిల్లా స్థాయిలో పరిష్కరించాలంటే సచివాలయాల కన్వీనర్లు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే గడపగడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వాలంటీర్లు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన ప్రశంసించారు. వచ్చే ఏడాది జనవరి 1 నుండి పెంచిన సామాజిక భద్రతా పెన్షన్లు, కొత్త వారికి బియ్యం కార్డులు, పెన్షన్‌కార్డులు పంపిణీ గ్రామాల్లో పండుగ వాతావరణంలా చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎండిఓ గోవిందరావు, బోగోలు సర్పంచ్ అనిత, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పార్టీ నేతలు మేకల శ్రీనివాసులు, టి.పెంచలయ్య, టి.రమణయ్యనాయుడు, పర్రి అంకులయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు ఎన్.చంద్రబాబునాయుడు తలపెట్టిన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని, ఆయన పర్యటనను జయప్రదం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. బోగోలు మండలంలో సోమవారం కొండబిట్రగుంట, ముంగమూరు, తదితర గ్రామాలలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 28 నుండి మూడు రోజుల పాటు జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాల్ని నిరసిస్తూ రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడికి వెళ్లినా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు స్వచ్ఛందంగా తాము తరలివస్తున్నామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. దీనిబట్టి అధికార పార్టీ అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గరపడ్డాయని జోస్యం చెప్పారు. కావలి నియోజకవర్గ పర్యటనను టిడిపి శ్రేణులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని జయప్రదం చేసేందుకు కార్యాచరణ చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు యం.నాగేశ్వరరావు, ఎల్.సుధీర్‌బాబు, రావి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌కార్డు సవీకరణ ఉపయోగించుకోండి

**నెల్లూరు అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** గ్రామ మరియు వార్డు సచివాలయములు శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశాల మేరకు సుమారు 10 సంవత్సరాల కిందట ఆధార్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా వారి యొక్క ఆధార్ కార్డు సవీకరణ చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు. దీని కొరకు ప్రజల సౌలభ్యం కొరకు పాఠశాలలోను, మరియు గ్రామ వార్డు సచివాలయం నందు సంచార ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని కావున ప్రజలందరూ 2010 నుంచి 2016 మధ్య కాలంలో ఆధార్ కార్డు పొంది మళ్లీ మధ్యలో ఎటువంటి పేర్లు, చిరునామా,ఇతర మార్పులు ఏమైనా చేసుకుని ఉన్న వారు మీ సమీపంలోని పాఠశాల నందు పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయం నందు ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాల నందు తప్పనిసరిగా వారి యొక్క ఆధార్ కార్డును సవీకరణ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ అవకాశం ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు ఉంటుందన్నారు.

## రూరల్‌లో 5వేల సానుభూతిపరుల పింఛన్ల తొలగింపు

**నెల్లూరు డిసెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల పింఛన్లు సుమారు 5వేలు తొలగించారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జలదంకి.సుధాకర్ ఆరోపించారు. సోమవారం నగరంలోని పద్మావతి సెంటర్‌లో 33వ డివిజనులో ఉన్న టీడీపీ కార్యాలయంలో సుధాకర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆధారం లేకుండా జిల్లావ్యాప్తంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛను మీద జీవనం సాగిస్తున్నారని అలాంటి వారికి అందిస్తున్న పింఛన్లను వైసీపీ నేతలు తొలగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలు కారణాలతో పింఛన్లు రద్దు చేయడం దారుణమన్నారు. రూరల్ నియోజకవర్గంలో 3వేల పింఛన్లు మాత్రమే రద్దు అయ్యాయని చెపుతున్నారని, అయితే అది వాస్తవం కాదని 5వేలు పింఛన్లను రద్దు చేశారని వివరించారు. కొత్త పింఛన్లు ఇవ్వలేదని పాత పింఛన్లను కూడా రద్దు చేస్తున్నారని, రద్దు అయిన పింఛనుదారులు కేవలం టీడీపీ వాళ్ళేనన్నారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి నిజ నిజాలు తెలుసుకుని తగు చర్యలు తీసుకుని, తిరిగి తొలగించిన పింఛనుదారులకి పింఛను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పింఛన్లు రద్దు అయిన వారు సంబంధిత డాక్యుమెంట్లతో స్థానిక టీడీపీ నేతలకు అందిస్తే కలెక్టర్ దగ్గరకి వెళ్ళి పింఛను అందేలాచూస్తామని,రాలేని వారు ఏవరైనా ఉంటే వారు 9347109651 నంబరుకు ఫోన్ చేస్తే మా నాయకులే మీ దగ్గరకి వచ్చి కాగితాలు తీసుకుంటారని తెలిపారు. లేనిపక్షంలో కలెక్టర్ తక్షణమే చర్యలు చేపట్టకపోతే టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ నాయకత్వంలో కలెక్టరేట్‌ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## అర్ధాతరంగా తొలగించిన పింఛన్లను వెంటనే అందించాలి



**నెల్లూరు డిసెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఏ కారణం లేకుండానే పింఛన్లను రద్దు చేయించి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వారికి తీరని ద్రోహం చేశాడని తెలుగుదేశం పార్టీ నగర మైనార్టీ అధ్యక్షుడు సాబిర్‌ఖాన్ మండిపడ్డారు. సోమవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 29వ డివిజను మహాత్మాగాంధీ నగర్ 30/2 సచివాలయం వద్ద నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ఆదేశాలతో ఆందోళన చేపట్టారు. శ్రీధర్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాభిర్‌ఖాన్ మాట్లాడుతూ పింఛన్లను రద్దు చేయడమే కాకుండా శ్రీధర్‌రెడ్డి వారిపై కపటప్రేమను చూపిస్తున్నాడని విమర్శించాడు. రూరల్‌లో తొలగించింది 3వేలు కాదని, దాదాపు 5వేల పింఛన్లని ఆయన ఆరోపించారు. తొలగించిన పింఛన్లను తిరిగి పునరుద్దరించాలని, లేనిపక్షంలో అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు. టీడీపీ హయాంలో పింఛను మంజూరైన ఒంటరి మహిళలకు మూడేళ్ళ తరువాత వివిధ కారణాలు చూపి సాక్ష్యాలు అడిగి పింఛను రద్దు చేశారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెంచయ్య, అస్లాం, ఖధీర్, దావూద్, సల్మాన్, సుధాకర్, మస్తాన్‌బి, సునీల్, సుబ్రమణ్యం, శాంతినాయుడు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డ్ భూమిని కాపాడండి



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** విశాఖపట్నంలో వెలసిన హజరత్ ఇస్తాఖ్ మదని రహంతుల్లా అలై వారి దర్గా షరీఫ్ ఆస్తులు (వక్ఫ్ భూమి) 20 ఎకరాలు హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థకు అప్పణంగా అప్పగించిన ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఖాదర్‌బాషా నిబంధనలకు విరుద్ధంగా 3 సంవత్సరాలు లీజు ఇవ్వడం చాలా దారుణం. వక్ఫ్‌బోర్డు రాష్ట్ర సభ్యులు కమిటీని సంప్రదిం చ కుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గం. 20 ఎకరాల దర్గా షరీఫ్ వక్ఫ్ బోర్డు భూమిలో దొంగచాటుగా మట్టి తవ్వేసి అమ్ముకున్నారు. ఆ గుంతలను మట్టితో పూడ్చాలి కానీ బూడిదతో కాదు. ఇలా జరిగితే ఈ భూమి శాశ్వతంగా పనికి రాకుండా పోతుంది. కావున ఈ అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతున్నామని జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ జియా ఉల్‌హక్, హాజీ మొహమ్మద్ హనీఫ్, మొహమ్మద్ షాహుల్, షేక్ హఫీజ్‌ఉల్లా, షేక్ జ ఇలానీ, సయ్యద్ రహమాన్, షేక్ రఫి, షేక్ కదిర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**కోవూరు, డిసెంబరు26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 30వ తేది కోవూరుకు రానున్నారని, ఈ కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రాంతాని కి వెళ్లినా చంద్రబాబు సభలకు స్వచ్ఛదంగా ఊహించని విధంగా ప్రజలు హాజరై ఆయనకు నీరాజనాలు పడుతున్నారన్నారు. ఈ పరిస్థితి వైసీపీ నాయకులకు ఖండగింపుగా మారిందన్నారు. అవ్వాతాతలకు అర్హత కలిగిన వారందరికీ కుంటి సాకులతో పింఛన్లు తొలగించడం ఈ ముఖ్యమంత్రికే చెల్లిందన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరి ప్రజల నెత్తిన బస్మాసుర హస్తం పెట్టారన్నారు. ఇప్పటికే ప్రజలు వైసీపీ పాలనలో విసిపోయారన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 30వ తేదిన జరిగే చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రతి ఒక్కరూ ఒక చాలెంజ్‌గా తీసుకుని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సీహెచ్ కృష్ణచైతన్య, ఐ. మల్లారెడ్డి, రవికుమార్, బాల రవి, నాటకరాణి వెంకట్, ఎస్. శ్రీనివాసులు, మహేష్, సాధిక్, మల్లికార్జున్‌రెడ్డి, విజయ్‌కుమార్, కొండయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## డీఏఏబీ చైర్మన్‌ను సత్కరించిన అంగన్‌వాడీ కార్యకర్తలు



**కోవూరు, డిసెంబరు26 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఇటీవల ఆయాలుగా పనిచేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలుగా పదోన్నతి పొందిన ఎల్. కామాక్షి, టి. మమతలు సోమవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డిని శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం

**మర్రిపాడు, డిసెంబర్26ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నందవరం లో సోమవారం సిపిఐ 98వ వ్యవ స్థాపక దినోత్సవాన్ని మండల సిపిఐ నాయకుల ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు రాజకీయ యవనికపై విప్లవకెరటమై ఎగసి అరుణ కేతనంగా భావించిన రోజని, త్యాగాలతో పునీతమై పోరాటాలతో పదునెక్కిన కష్టజీవుల ఆయుధంగా పుట్టిన రోజు అని , నిరంతరం ప్రనజా సమస్యల పరిష్కారానికి పాలవర్గాలపై పోరాటాలు సాగించి జనం గుండె ల్లో చెరగని ముద్రవేసుకొని దున్నేవాడికే భూమిఅనే నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేసిన



రోజని, బ్యాంకుల జాతీయకరణలో కీలకపాత్ర వహించిన , ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో అగ్ర గామిగా నిలిచిన రోజు అని యావత్ భారతదేశంలో సిపిఐ మహనీయుల పోరాటాల గురించి కొనియాడారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు సిపిఐ మండల కార్యదర్శి షేక్ మహబూబ్‌బాషా, మండల సహాయ కార్యదర్శితలపనేని రామసుబ్బయ్యనాయుడు, మండల రైతుసంఘం కార్యదర్శి గంగినేని నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే 'బొల్లినేని'



**వింజమూరు, డిసెంబర్26ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని మాజీ సర్పంచ్ కొండా వెంకటేశ్వర్లును సోమవారం ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు స్థానిక టిడిపి నాయకులతో కలసి పరామర్శించారు. ఇటీవల కొండా వెంకటేశ్వర్లు భార్య కనకవల్లి గుండెపోటుతో మరణించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు వెంకటేశ్వర్లును పరామర్శించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, జిల్లా టిడిపి కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఎన్‌డిసిసిబి డైరెక్టర్ యారం కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు, నాయకులు షేక్ మహబూబ్‌బాషా, షేక్ బాదుల్లా, గురజాల వాసునాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, తిరుపతాచారి, సి.హెచ్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వందల కోట్లు గ్రావిల్ దోచేశారు : పోలంరెడ్డిదినేష్‌రెడ్డి



**బుచ్చి డిసెంబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంమండలంలోని వవ్వేరు,రామచంద్రాపురం గ్రామాల పరిధిలోని కనిగిరి రిజర్వాయర్ కరకట్టనుకోవూరు నియోజకవర్గం టిడిపి నాయకులు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి,టిడిపి నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతు ఎమ్మేల్యే ఆయన అనుచరులు వందల కోట్ల గ్రావిల్‌ని అక్రమంగా దోచేశారనిఆరోపించారు. కనిగిరి రిజర్వాయర్ ప్రస్తుతం ప్రమాదస్థితిలో ఉందని అన్నారు. అనుమతులు లేకుండా ఇష్టాను సారంగా గ్రావిల్ దోచేశారని విమర్శించారు.కోవూరు నియోజకవర్గం రైతులకు వర ప్రసాదిని అయిన కనిగిరి రిజర్వాయర్ మనుగడకేముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని ఆయన



పేర్కున్నారు.పెద్దపెద్ద హిటాచి ప్రోక్లేన్లు పెట్టి గ్రావిల్‌ని ఇష్టాను సారంగా దోచుకుంటున్నారని విమర్శించారు. అధికారులకు తెలిసినా మౌనంగా ఉండడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.మండలంలోని జొన్నవాడ,మినగల్లు,పెనుబల్లి గ్రామాలలో గ్రావిల్ నిత్యం దోపిడి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఎమ్మేల్యేకి 2 వందల కోట్లు ముడుపులు చెల్లాయని ఆయన ఆరోపించారు.ఇరిగేషన్ ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావిల్ ఎత్తివేశారని ఆరోపించారు.అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా దోపిడి చేస్తున్నారుని ఆయన ఆరోపించారు.అధికారులు దీనిపైన స్పందించకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా,వింజం రామానాయుడు,జూగుంట పురుషోత్తమ్,బండ్ల కొండయ్య,దుగ్గిశెట్టి హరినాద్,నెల్లూరు దయాకర్‌రెడ్డి, వింజం మహేష్‌నాయుడు,వల్లూరు శ్రీనివాసులు,దశరద్,మైనార్టీ నాయకులు ఖాదర్‌భాషా ( చోటు),అక్తర్,పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## డిగ్రీ సెమిష్టర్ ఫలితాల్లో టార్లుగా కృష్ణచైతన్య విద్యార్ధులు



**నెల్లూరు,డిసెంబరు26 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన 2వ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ టాపర్లుగా నిలిచారు.బిఎస్సీ విభాగంలో పి.విజయలక్ష్మి 99.8 శాతం మార్కులుసాధించి ప్రధమస్థానాన్ని కైవశం చేసుకుంది. బి.సాయిశ్రీజ 99.5శాతం, ఎం.చందుదివ్య,పి.గాయత్రి,ఎస్.విజ్ఞితప్రియలు 99.3శాతం, పి.అఖిల, ఎం.షరోన్‌బ్లెసిలు 99శాతం మారు ్కలు సాదించారు. బిసిఏ విభాగంలో ఎం.రిషిత99.5శాతంతో యూనివర్శిటీ ప్రధమస్థానాన్ని దక్కించుకోగా వి.సాయి హర్షిత99శాతం మారు ్కలు, బి.లలిత, బి.కిషన్ కుమార్, ఎం.సాయికుసుమ, బివి.యజ్ఞప్రియ,ఎన్.స్వేత,పి.చరితచందన, బి.సత్యపూజితలు 98శాతం మార్కులు సాధించారు. బిఎస్సీ లైఫ్ సైన్స్ విభాగంలో కె.శ్రీవల్లి99శాతం మార్కులతో టాపరులగా నిలువగా షేక్.సుమయ98శాతం మార్కులు, బి.పూజిత, ఎస్.యస్వంతి98శాతం, మార్కులు సాదించారు. బిబిఏ విభాగంలో ఆర్ సందీప్ 97శాతం మార్కులతో యూనివర ్శిటీ టాపర్‌గా నిలువగా బి.సూర్యవేణి, షేక్. యాసిన్‌లు 96శాతం మార్కులు, ఇ.శ్రావ్య95శాతం మార్కులు సాదించారు. బికాం విభాగంలో ఏ.చేతన94శాతంతో అగ్రస్ధానాన్నికైవశం చేసుకోగా కె.భాగ్యలక్ష్మి 93శాతం, ఇ.దివ్య92శాతం మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకర్లకు నగరంలోని స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి లు మాట్లాడుతు తమ విద్యార్థుల్లో 12మంది 99శాతం కుపైగా మార్కులు సాధించి యూనివర్శిటీ ప్రధమర్యాంకులు కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. 23మంది విద్యార్థులు 98శాతంకుపైగా, 121మంది 95శాతంకు పైగా మార్కులు సాదించారని తెలిపారు. 384మంది 90శాతంపైగా మార్కులు సాధించారని సంతోషం వ్యక్తంచేశారు.గణితంలో 269మంది, స్టాటిస్టిక్స్‌లో 159మంది,అకౌంట్స్‌లో 10మంది, ఫిజిక్స్‌లో 27మంది, ఎలక్ట్రానిక్స్‌లో 21మంది, కెమిస్ట్రీలో 11మంది, బయోటెక్‌లో 3కి నూటికి నూరుశాతం మార్కులు వచ్చాయని ఇది తమకెంతో గర్వకారణమన్నారు. నిరంతర పర్యవేక్షణ, అత్యాధునిక సాంకేతికతో బోధన, అనుభవం కలిగిన అధ్యాపకుల పర్యవేక్షణ వంటివి తమ విద్యార్థులు ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కారణమన్నారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. డీన్.సుధారాణి, అడ్మిన్ డీన్ సి.రామాంజనేయులురెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.నాగయ్య, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వరాలయానికి పూర్వ వైభవం తీసుకొస్తాం



**అనంతసాగరం,డిసెంబర్26ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయంలో 2021లో కురిసిన భారీ వర్షాలకు సోమశిల లోని సోమేశ్వరాలయం ధ్వంసమైదని ఆలయానికి పూర్వ వైభవం తీసుకువస్తామని మండల వైకాపా కన్వీనర్ , జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా వైకాపా సీనియర్ నాయకులు ఊరిపిండి ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమశిల గ్రామంలో సోమవారం సోమేశ్వరాలయాన్ని వైకాపా మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా వైకాపా సీనియర్ నాయకులు ఊరిపిండి ప్రభాకర్‌రెడ్డిలు సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్తలు , మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్‌కుమార్ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాపూరు వెంకటసుబ్బారెడ్డి దంపతులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలో గాలిగోపురాన్ని అమ్మవారి ఆలయం, కళ్యాణమండపం, నవగ్రహాల ఆలయం ఏ ప్రదేశంలో నిర్మాణం చేపట్టేందుకు శ్రీశ్రీశ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి శిల్ప కలామందిరం కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ కు చెందిన శిల్పికులు పూలుకూరి బ్రహ్మయ్య ఆచారి, పోతులూరయ్యా ఆచారి చర్చించారు. త్వరలో పనులు ప్రారంభించాలని వారికి సూచించారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సహకారంతో రాపూరు వెంకటసుబ్బారెడ్డి , ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి కృషితో ఆలయం అభివృద్ధి పనులను చేపట్టనున్నారని గ్రామస్తులు తెలిపారు. అనంతరం సోమశిల ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొమ్మిరెడ్డి దశరధరామిరెడ్డితో శివాలయం పరిధిలోని రక్షణగోడను ఎత్తు పెంచాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామన్నారు. రాపూరు వెంకటసుబ్బారెడ్డిని సాయికృష్ణ కన్‌స్ట్రక్షన్ మేనేజర్ వెంకురెడ్డి, వైకాపా నాయకులు గుండుబోయిన వెంకటరమణ, ముక్కుమస్తాన్ గౌడ్‌లు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు అంకిరెడ్డి , ఎద్దుల శ్రీనివాసులురెడ్డి, బట్రెడ్డి పోలిరెడ్డి, పెద్ద పుల్లయ్య , రాజగోపాల్‌రెడ్డి, ఈశ్వరయ్య, గుండుబోయిన కృష్ణయ్య, పెంచలరెడ్డి, ఉపసర్పంచ్ మహబూబ్‌బాషా, పిండికి శీను,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు